ప్రజాశక్తి
శుక్రవారం 23 ఆగస్టు 2024
5
అల్లూరి సీతారామరాజు

గంజాయి సాగు, రవాణా చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: గంజాయి సాగు, రవాణాతో తలెత్తే అనర్థాలపై యువత, వాహనదారులకు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం స్థానిక ఎస్సై రవీంద్ర ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. గంజాయి రవాణా చేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. వారపు సంతలో క్రమబద్ధంగా వాహనాలను నిలుపుకోవాలని తెలిపారు. మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్యలు అధికంగా ఎదుర్కొం టున్నారని సూచించారు. ఈ సమా వేశంలో బొలెరో, ఆటో యూనియన్, సర్పంచ్ లు, మండల సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఐ

అందుబాటులో ఉచిత ఇసుక

- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్

మాట్లాడుతున్న కలెక్టర్

తతత ప్రజాశక్తి- పాడేరు: జిల్లాలో ఉన్న రెండు ఇసుక రీచ్ లలో 1 లక్ష 65 వేల 557 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. ఉచిత ఇసుక సరఫరాపై గురువారం కలెక్టరేట్లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టన్ను ఇసుక లోడింగుకు మాత్రమే రూ.300 లు చెల్లించవలసి ఉంటుందని చెప్పారు. అదనంగా వసూళ్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎటపాక మండలం గుండాల గ్రామంలో రెండు రీచ్లు ఉన్నాయని చెప్పారు. ఇసుక రీచ్ వద్ద ఇసుక బుకింగ్ చేసుకోవడానికి అనుమతించబడదని చెప్పారు. ఇసుక వినియోగదారులు డిజిటల్ విధానంలో చెల్లింపులు చేయాలన్నారు. నగదు లావా దేవీలు నిర్వంచడం జరగదని పేర్కొన్నారు. అదనంగా వసూళ్లకు పాల్పడితే రాష్ట్ర స్థాయిలో 18005994599, జిల్లా స్థాయిలో 18004256061 టోల్ ఫ్రీ సంబరుకు ఫోన్ చేయాలని సూచించారు. ఈ ఫిర్యాదులు పరిష్కరించడానికి జాయింట్ కలెక్టర్ను ప్రత్యేకాధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఫిర్యాదులను 24 గంటల్లో పరిష్కరిస్తామన్నారు. ఇసుక రవాణా వాహనాలను జిల్లా ట్రాన్స్ పోర్టు అధికారి కార్యలయంలో నమోదు చేసుకుని యూనిక్ ఐడి నెంబరు పొందాలని చెప్పారు. బుకింగ్ ఇన్వాయిస్లో ఇసుక డెలివరీ సమయం, తేదీ వంటి వివరాలు ఉంటాయని తెలిపారు.కొత్త ఇసుక సరఫరా విధానం వచ్చేనెల 11 వ తేదీ నుండి అమలు లోకి వస్తుందన్నారు. ఈనెల 23 న సమావేశం నిర్వహించి రవాణా చార్జీలను నిర్ణయిస్తామన్నారు.
జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ మాట్లాడుతూ, ఇసుక పాయింట్ల వద్ద పోలీసు తనిఖీలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. చలానా లేకుండా ఇసుక రీచ్లకు వెళ్ల కూడదన్నారు. ఇసుక సరఫరా కు అక్రమాలకు పాల్పడి చర్యలు తీసుకుంటామన్నారు. స్థానిక అవసరాల మేరకు నాణ్యమై ఇసుకను సరఫరా చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ప్రైవేటు అవసరాలకు స్థానికంగా ఇసుకను సేకరిస్తున్నారని చెప్పారు. ఇసుక ధరలపై ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని అన్నారు

పరిశీలిస్తున్న అధికారులు

ఆశ్రమ పాఠశాలల్లో తనిఖీలు

ప్రజాశక్తి -డుంబ్రిగుడ: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలో ఇటీవల ఓ అనాధశ్రమంలో కలుషిత ఆహారంతో చిన్నారులు మతి చెందడంపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుంది. దీంట్లో భాగంగానే ఆశ్రమ ప్రభుత్వ ఉన్నత ప్రాథమిక ప్రాథమికొన్నత పాఠశాలల్లో అమలవుతున్న పోషకాహారంపై విద్య, రెవెన్యూ ,ఆరోగ్య పోలీసు యంత్రాంగం దృష్టి సారించేలా చర్యలు చేపట్టింది. మండలంలోని కిల్లోగుడ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందితోపాటు భోజన మెనూను అధికారులు పరిశీలించారు. వంటగది, కూరగాయల భద్రపరిచే గదుల పరిశుభ్రతపై పరిశీలించారు.

విద్యార్థుల కుటుంబాలకు ఉపాధి కల్పించాలి

ప్రజాశక్తి-చింతపల్లి: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో కలుషిత ఆహారం తిన్న ఘటనలో వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న విద్యార్థులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, బాధిత కుటుంబాలకు ఉపాధి కల్పించాలని కిటుముల సర్పంచ్ గెమ్మేల రమణమ్మ కోరారు. నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధిత విద్యార్థులను బుధవారం ఆమె పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి అందుతున్న వైద్య సేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

పరామర్శిస్తున్న సర్పంచ్

28న ఉచిత నేత్ర వైద్య శిబిరాలు

ప్రజాశక్తి-పాడేరు: అల్లూరి జిల్లాలోని పాడేరు మండలం మినుములూరు, హుకుంపేట మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 28 న బుధవారం శంకర్ ఫౌండేషన్, (విశాఖపట్నం) ఆధ్వర్యాన ఉచిత నేత్ర వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అందత్వ నివారణ సంస్థ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ టి విశ్వేశ్వర నాయుడు వెల్లడించారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హుకుంపేట, మినుములూరు లో ఉదయం 9 గంటల నుండి 1 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహించ బడతాయని తెలిపారు. ఆపరేషన్ కు ఎంపికైన వారు తమ ఆధార్ కార్డ్, ఆరోగ్యశ్రీ కార్డు, బ్యాంక్ పాస్ బుక్కు ఒక జత బట్టలు విధిగా తీసుకొని రావలసి ఉందని కోరారు.

ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు, పోలీసులు

ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టాలి

ప్రజాశక్తి -సీలేరు

గంజాయి పంటలకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయ పంటలపై గిరిజనులు దృష్టి సారించాలని సీలేరు ఎస్సై రామకృష్ణ పిలుపునిచ్చారు. గంజాయి సాగు, రవాణాకు వ్యతిరేకంగా జికె.వీధి మండలం దారకొండలో గురువారం ర్యాలీ నిర్వహించారు. 'గంజాయి సాగు వద్దు.. ప్రత్యామ్నాయ పంటలే ముద్దు' అంటూ నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, వర్తక సంఘం సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఎస్ఐ రామకృష్ణ మాట్లాడుతూ గంజాయి సాగు అక్రమ రవాణా వల్ల ఎంతో మంది జైలు పాలవుతున్నారని, వారి కుటుంబాలు దుర్భరమైన జీవితాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాంప్రదాయ పంటలపై మక్కువపెంచుకొని జీవన విధానాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాలు బారిన పడకుండా తల్లిదండ్రులు నిరంతరం వారిపై నిఘా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణగా విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని సూచించారు. గంజాయి సాగు అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోతురాజు గోవిందు, దారకొండ గ్రామ పెద్దలు, విద్యార్థులు, వ్యాపారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు'

మాట్లాడుతున్న వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య

అన్ని గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి-కూనవరం

ముంపుతో సంబంధం లేకుండా మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధి నిధులు కేటాయించాలని వైస్ ఎంపిపి కొమరం పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో సర్పంచ్ నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పెంటయ్య మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి గ్రామసభలలో పోలవరం ముంపు ప్రాంతాలకు సంబంధం లేకుండా ప్రతి గ్రామంలో రోడ్లు, మురికి కాలువల నిర్మాణానికి, గ్రామ అభివద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. పోలవరం ముంపు పేరుతో గతంలో ముంపు గ్రామాలకు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మండల కమిటీ సభ్యుడు తెల్లం తమయ్య, లింగాపురం సర్పంచ్ శంకర్, కుటూరు సర్పంచ్ వెంకమ్మ, పెద్దార్యూర్ ఎంపీటీసీ ఆమ్మాజీ, చూచిరేవుల గూడెం ఎంపీటీసీ జయసుధ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి -పాడేరు : ఆంధ్ర ప్రదేశ్ నైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జెన్ పాక్ట్ ఐటి కంపెనీలో ఉద్యోగాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా నైపుణాభివృద్ధి అధికారి జి.ప్రశాంత్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అభ్యర్థులు బిటెక్, ఏదైనా డిగ్రీ విద్యార్హత కలిగి 2022-23, 24 సంవత్సరాల లో డిగ్రీ పాస్ అయి ఉండాలని చెప్పారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 28లోపు లింక్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9988853335 ఫోన్ నెంబర్ని సంప్రదించాలని సూచించారు.

పాడేరు: జిల్లా మహిళా, శిశు సంక్షేమ సాధికారత కార్యాలయంనకు మంజూరైన వన్ స్టాప్ సెంటర్లో కాంట్రాక్ట్ పద్ధతిన పని చేయుటకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెలెక్షన్ కమిటీ ఛైర్మన్, జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కాంట్రాక్ట్ ఒక సంవత్సర కాలం ఉంటుదని, 25 - 42 సంవత్సరాల మధ్య వయసు గల ఆసక్తి మహిళా అభ్యర్థులు సెప్టెంబర్ రెండవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు నేరుగా స్త్రీ శిశు సంక్షేమ కార్యాలయం లేదా రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సమర్పించ వచ్చని తెలిపారు. ఆలస్యంగా వచ్చిన దరఖాస్తులు స్వీకరించ బడవని స్పష్టం చేసారు. ఖాళీల వివరాలు, ఇతర వెబ్సైటులో అందుబాటులో ఉన్నాయన్నారు.

పోస్టుల వివరాలు సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్ -1, కేసు వర్కర్లు -2, పేరా లీగల్ లాయర్ -1, పేరా మెడికల్ పర్సన్ -1, సైకో-సోషల్ కౌన్సిలర్ -1, ఆఫీస్ అసిస్టెంట్ విత్ కంప్యుటర్ నాలెడ్జ్ -1, మల్టి పర్పస్ స్టాఫ్/కుక్ -3, నైట్ సెక్యురిటి/నైట్ గార్డ్ -3, పోస్టులకు అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు.

ఉపాధ్యాయున్ని నియమించాలని వినతి

ప్రజాశక్తి -అనంతగిరి:

మండలంలోని వాలసీ పంచాయతీ పరిధి నిమ్మలపాడు ప్రాథమిక పాఠశాలకు ఉపాధ్యాయుడును నియమించాలని కోరుతూ స్థానిక జెడ్పిటిసి గంగరాజు ఆధ్వర్యన తల్లిదండ్రులు, పాఠశాల కమిటీ సభ్యులు గురువారం మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఏటిడబ్ల్యూ, ఎంఈఓలకు కలిసి లిఖితపూర్వకంగా విన్నవించారు. అనంతరం జెడ్పిటిసి గంగరాజు మాట్లాడుతూ, నిమ్మలపాడు పాఠశాలలో గత మూడు నెలలుగా ఉపాధ్యాయుడు లేక నిమ్మలపాడు, కరకవలస, రాళ్లగెడ్డ, సప్పనగెడ్డ గ్రామాలకు చెందిన సుమారు 73 మంది విద్యార్థులు అక్షరాలు నేర్చుకోలేని పరిస్థితితో ఉన్నారన్నారు. ఎంఈఓ బాలాజీ, ఏటిడబ్ల్యూ ఓ వెంకటరమణలు మాట్లాడుతూ ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి జిల్లా విద్యాశాఖ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు వాలసి యూపీ పాఠశాల పనిచేసే ఎజీటి టీచర్ను నియమించడం జరిగిందని, మంగళవారం నుండి హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ సప్పి రామకృష్ణ, వైస్ ఛైర్మన్ దుక్కు, సిపిఎం మండల కార్యదర్శి ఎస్,నాగులు, మండల కమిటీ సభ్యులు కొర్రా మోహన్ బాబు, పాఠశాల కమిటీ సభ్యులు ఎస్. లచ్చన్న ఎస్,నారాయణరావు, పి.రవికుమార్, కె.రామూర్తి ,తదితరులు పాల్గొన్నారు

సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జడ్పిటిసి గంగరాజు

ఆశ్రమ పాఠశాలలో సమస్యల పరిష్కారానికి కృషి

-జెడ్పిటిసి గంగరాజు

ప్రజాశక్తి -అనంతగిరి: ఆశ్రమ ఉన్నత బాలికల పాఠశాల 2లో నెలకొన్న వసతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక సిపిఎం జెడ్పిటిసి డి. గంగరాజు అన్నారు, గురువారం జడ్పిటిసి సీపీఎం బృందం తో పాటు మండల ఏపీడబ్ల్యుఒ, ఎంఈఓ అధికారుల బృందం సందర్శించారు. ముందుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ, బాత్ రూమ్లో రన్నింగ్ వాటర్, హాస్టల్లో వసతి సమస్య ఉందని తెలిపారు అనంతరం పాఠశాల తరగతి గదులు, హాస్టల్ వసతి భవనాలు, వంటశాల, మరుగుదొడ్లు వంటి వాటిని పరిశీలించిన అనంతరం గంగరాజు మాట్లాడుతూ, పాఠశాలలో 500 మంది పైగా విద్యార్థులు చదువుతున్నప్పటికీ సరిపడ హాస్టల్ వసతి గదులు లేవన్నారు. మరుగుదొడ్లు 10 మాత్రమే ఉన్నాయని, 40 పైగా ఉండవలసి తెలిపారు. విద్యార్థులు బహిర్ భూమికి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, దీనిపై జిల్లా కలెక్టర్, ఐటిడి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్ ,నాగులు, సంఘం నాయకులు సురేష్, పాఠశాల హెచ్ఎం బి.మంగ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల కొరతపై నివేదిక

ప్రజాశక్తి -అనంతగిరి: మండలంలోని పూర్తిస్థాయి ఉద్యాయులు లేని ప్రాథమిక పాఠశాలను గుర్తించి అల్లూరి జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించడం జరుగుతుందని మండల విద్యాశాఖ అధికారి బాలాజీ పేర్కొన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ, మండలంలోని 11 పాఠశాలల్లో పైగా పూర్తిస్థాయి ఉపాధ్యాయులు లేరన్నారు. నిమ్మలపాడు, కాకరపాడు, వెంగడ , గూడెం, గాదిలోవ, రొంపల్లి, గాలిపాడు, పెదరాబా, కితలంగి, కమలాపురం, శంకుపర్తి పాఠశాలలకు ఉపాధ్యాయులు లేరని పేర్కొన్నారు. నిమ్మలపాడు, వేంగడ, కాకరపాడు ఒక్కొక్క పాఠశాలలో 50 మంది నుండి 80 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఆ పాఠశాలలకు ఇద్దరు నుండి ముగ్గురు టీచర్లు అవసరం ఉందని నివేదికలో పేర్కొన్నామని తెలపారు.

మాట్లాడుతున్న ఎంఇఓ బాలాజీ

పెట్రాయి, కొమ్ములవాడ పాఠశాలలకు తాత్కాలిక ఉపాధ్యాయులు

ప్రజాశక్తి కథనానికి స్పందించిన అధికారులు

ప్రజాశక్తి-సీలేరు

జీకే వీధి మండలం దారకొండ పంచాయతీ పెట్రాయి, దుప్పులవాడ పంచాయతీ కొమ్ములవాడ జిటిఎస్డబ్ల్యు పాఠశాలలకు తాత్కాలిక ఉపాధ్యాయులను అధికారులు నియమించారు. ఈ రెండు పాఠశాలకు ఉపాధ్యాయులు లేకపోవడంతో 'చదువు చెప్పే నాథులేరీ' శీర్షికన ప్రజాశక్తి బుధవారం సంచికలో కథనం ప్రచురించింది. అదే సందర్భంలో ఉపాధ్యాయులను నియమించండి మహాప్రభో అంటూ విద్యార్థులు, తల్లిదండ్రులు చేతులు జోడించి నిరసన తెలిపిన విషయం విధితమే. దీనికి అధికారులు స్పందించారు. జీకే వీధి ఎటిడబ్ల్యు నాగలక్ష్మి ప్రజాశక్తితో ఫోన్లో మాట్లాడారు. తాత్కాలికంగా దారకొండ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో విధులు చేపడుతున్న ఇద్దరు ఉపాధ్యాయులను బుధవారం కొమ్ములవాడ, పెట్రాయి పాఠశాలలకు గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండలరావు ఆదేశాల మేరకు నియమించామని వెల్లడించారు. గతంలో ఆయా పాఠశాలలో (సిఆర్టిలు)గా పనిచేసిన ఉపాధ్యాయులు కౌన్సిలింగ్ నిమిత్తం ఇటీవల వెనక్కి వెళ్ళారని పేర్కొన్నారు. మళ్లీ వారిని ఆయా పాఠశాలకు నియమించే విధంగా అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. సిఆర్టిలు నియామకం జరిగే వరకు ప్రస్తుతం తాత్కాలికంగా నియమించిన ఉపాధ్యాయులు కొమ్ములవాడ, పెట్రాయి పాఠశాలల్లో కొనసాగుతారని ఏటిడబ్ల్యు నాగలక్ష్మి వెల్లడించారు.

పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

హత్యాచార ఘటనపై అఖిలపక్షం నిరసన

ప్రజాశక్తి-మారేడుమిల్లి

కోల్కతా ఆర్జి.కార్ ఆసుపత్రిలో పిజి వైద్య విద్యార్థిని డాక్టర్ మౌమితపై అమానుషంగా జరిగిన అత్యాచారం, హత్య సంఘటనను ఖండిస్తూ, దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యాన గురువారం మండల కేంద్రంలో భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. స్థానిక పోలీస్ స్టేషన్ సెంటర్లో కుల, మతాలు, రాజకీయాలకు అతీతంగా అందరూ మానవహారం చేపట్టారు. ముందుగా ట్రైనీ డాక్టర్ మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఆమె కుటుంబానికి న్యాయం చేయాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడుస్తున్నా ఇప్పటికి మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు మహిళలపై, చిన్నారులపై అనేక అకృత్యాలు, దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని మండిపడ్డారు. ఇలాంటి సంఘటనలు జరగడం మానవ మనుగడకే సిగ్గుచేటన్నారు. సంఘటన జరిగి రోజులు గడుస్తున్నా నేటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దోషులను పట్టుకోకపోవడం దారుణమన్నారు. మహిళల రక్షణ చట్టాలు అమలు జరిగేలా న్యాయస్థానాలు చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం దోషులను కఠినంగా శిక్షించాలని తహశీల్దార్కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.జాకోబ్, జెడ్పిటిసి బాలాజీ బాబు, వైస్ ఎంపీపీ ఎల్ రవికుమార్, ఉప సర్పంచ్ బి.వీరబాబు, మాజీ జెడ్పిటిసి ఎస్.సత్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ ఎస్.సుభాన్, ఆదివాసీ నాయకుడు జి నారాయణరావు, టిడిపి నాయకులు బి.అప్పాజీ, జనసేన మండల అధ్యక్షుడు ఎం.దుర్గాప్రసాద్, పలు పార్టీల నాయకులు, యువత పాల్గొన్నారు.

మానవహారం నిర్వహిస్తున్న అఖిలపక్ష నాయకులు, యువకులు

అధిక ఛార్జీల వసూలుపై స్పందించిన కలెక్టర్

ప్రజాశక్తి -సీలేరు : ఎక్స్ప్రెస్ బస్సు సర్వీస్కు అల్ట్రా డీలక్స్ బస్సు టికెట్లు కొట్టి ప్రయాణికుల వద్ద అధిక చార్జీలు వసూలు చేయడంపై పలు పత్రికల్లో వచ్చిన వార్తలకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ స్పందించారు. ఈ మేరకు ప్రయాణికులు నుంచి అధిక చార్జీలు వసూలుపై వివరణ ఇవ్వాలని విశాఖపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్కి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆర్టీసీ మేనేజర్ స్పందించి ఇటువంటి తప్పిదాలు మరోసారి జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఏ బస్సు నడిపితే దాని చార్జీలే వసూలు చేయాలని సూచించారు. అలాగే విశాఖపట్నం నుండి సీలేరు అల్ట్రా డీలక్స్ బస్ సర్వీస్ నడిపేందుకు చర్యలు చేపట్టారు. గత రెండు మూడు రోజుల నుంచి అల్ట్రా డీలక్స్ బస్సులే సీలేరు వస్తున్నాయి.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న జెడ్పి చైర్పర్సన్

హైస్కూల్ను సందర్శించిన జెడ్పి చైర్పర్సన్

ప్రజాశక్తి-అడ్డతీగల : అడ్డతీగల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలను తూర్పుగోదావరి జిల్లా పరిషత్తు చైర్పర్సన్ తీగల ఇందిరాదేవి గురువారం సందర్శించారు. ఆ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్నం భోజనం ఎలా ఉందో పరిశీలించారు. పాఠశాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఇంచార్జ్ హెచ్ఎం మంగరాజుకు సూచించారు. కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ సిహెచ్.రామకృష్ణ, టిడిపి నాయకులు ఎడ్ల శీను, జనసేన పార్టీ నాయకులు కుప్పాల జయరాం, పొడుగు సాయి, కుప్పాల బాబీ, రమేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఉద్యోగ విరమణ మరియు షష్ఠిపూర్తి శుభాకాంక్షలు
అతి తక్కువ ధరతో మీ ప్రకటన వేయబడును.
మీ సేవలు మరువలేనివి, మీరెక్కడున్నా మీ శ్రేయస్సును కోరుకుంటాం, అందించండి. ప్రజాశక్తి ద్వారా శుభాకాంక్షలు
మీ సహోద్యోగులు, మీ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో ఎవరైనా రిటైర్ అవుతున్నారా? మరియు షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు తెలపాలనుకుంటున్నారా?
అయితే అందించండి వారికి అభినందన కుసుమాలు, ఆకాంక్షించండి వారి సుఖమయ జీవితాన్ని
ప్రజాశక్తి ద్వారా తెలియజేయండి.
ఉద్యోగ విరమణ
షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
మరిన్ని వివరాలకు మా స్థానిక ప్రతినిధులను సంప్రదించండి

సిటీ	9490099125	పూర్ణమార్కెట్	9490099676
మధురవాడ	8008596645	జగదాంబ	9490099434
గాజువాక	9849392359	జివియంసి	9490099483
అనకాపల్లి	8008736188	ద్వారకానగర్	9490099672
చోడవరం	9490099141	కంచరపాలెం	9490099135
నర్సీపట్నం	9440280411	మాదవధార	9490099675
పాడేరు	9490099142		

అనారోగ్యంతో గురుకుల విద్యార్థి మృతి

ప్రజాశక్తి- పెదబయాలు : స్థానిక రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న పాంగీ విజయ్ అను విద్యార్థి అనారోగ్యతో మృతి చెందాడు. పాడేరు జిల్లా హాస్పిటల్లో మీతి చెందినట్లు విద్యాశాఖాధికారి కొమ్ము కృష్ణమూర్తి.తెలిపారు.కిముడు పల్లి పంచాయతీ పులిగొంది గ్రామానికి చెందిన విద్యార్థిగా కళాశాల సిబ్బంది తెలిపారు. ప్రిన్సిపాల్ విఠల్ సెలవులో ఉన్నారని సిబ్బంది తెలిపారు.

నేటి నుంచి మీ కోసం ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి- పాడేరు : ఈనెల 23 వ తేదీ నుండి ఐటీడీఏ సమావేశం మందిరంలో మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రజలు మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకుని ఫిర్యాదుల సమర్పించాలని సూచించారు. జిల్లా అధికారులందరూ మీకోసం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరై ప్రజల సమస్యలను త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు.

నేడు గ్రామసభలు

ప్రజాశక్తి -అనంతగిరి: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 23న మండలంలోని 24 పంచాయతీ పరిధిల్లో గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందని ఇన్చార్జి ఎంపీడీవో నగేష్ పేర్కొన్నారు.గ్రామ సభలను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు.

పోలీసుల ఆధ్వర్యాన ర్యాలీ చేస్తున్న విదార్థులు

డ్రగ్స్ అనర్థాలపై ర్యాలీ

ప్రజాశక్తి- పెదబయలు: మండల కేంద్రంలోని స్థానిక ఎస్ఐ జి.కుమార్ బాబు ఆధ్వర్యంలో గురువారం డ్రగ్స్ నిషేధం పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ సమాజంలో గంజాయి సారాం ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థులు యువత తల్లిదండ్రులకు దేశానికి పేరుతెచ్చేవిధంగా ఉండాలని కోరారు

ఉపాధి హామీ పనుల గుర్తింపుపై వినతి

ప్రజాశక్తి - మాడుగుల : ఉపాధి హామీ పనులను గ్రామ సభలలో గుర్తించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కార్లి భవాని, గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి కోరారు. ఎంపీడీవోకు గురువారం వినతిపత్రం సమర్పించారు. గ్రామ సభల్లో కూలీలకు ఉపయోగపడే పనులు తక్కువగా ఉన్నాయని, మేటిరియల్ చార్జీల ద్వారా చేయవలసిన పనులు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం సూచించిన పనుల్లో కొన్నింటిని మార్పులు చేయాలని, చెరువులు, లింక్ రోడ్లు, శ్మశానం వాటికలకు రోడ్లు వంటి వాటిని గుర్తించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. వ్యవసాయ కార్మికులకు, సన్న చిన్నకారు రైతులకు పనులు కల్పించే ఉద్దేశ్యంతో ఆనాడు వామపక్షాల ఒత్తిడితో యుపిఏ 2 ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం చేసిందన్నారు. బిజెపి ప్రభుత్వం కాల క్రమేణా బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తూ వస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ కూలీలకు సంబందం లేని పనుల గుర్తింపునకు ప్రయత్నం చేస్తుందని, దీన్ని పున:పరిశీలన చేయాలని కోరారు.

వరి పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - కొత్తకోట: కొండెంపూడి కృషి విజ్ఞాన కేంద్ర, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రావికమతం మండలం మత్సవానిపాలెం గ్రామంలో వరి పంట పై అవగాహన సదస్సును గురువారం నిర్వహించారు. కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.రాజు కుమా ర్ మాట్లాడుతూ, వరి పంట మెదటి దశ లో 50 కేజీల డిఎపి, 20కేజీల యూరియా, 15 కేజీల పోటాషియం ఎరువులు వేసుకోవాలని రైతులకు సూచించారు. వ్యవసాయ సమాచారం కొరకు రిలయన్స్ ఫౌండేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 419 8800 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త సత్తిబాబు, స్రవంతి, తిరుమలరావు, రామచంద్రరావు పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్‌మా విత్తనాల పంపిణీ

రాజ్‌మా విత్తనాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ సత్యవతి

ప్రజాశక్తి-హుకుంపేట: రాజ్‌మా చిక్కుళ్ల సాగుతో రైతులు ఆదాయాన్ని పెంచుకోవచ్చని స్థానిక సర్పంచ్ సోమేలి సత్యవతి అన్నారు. మండలంలోని తాడేపుట్టు గ్రామం పంచాయతీ పరిధిలో ఉన్న రైతులకు గురువారం రాజ్‌మా విత్తనాలు పంపిణీ చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ విత్తనాలు 90శాతం సబ్సిడీ ద్వారా అందిస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రమ జ్యోతి, టిడిపి నాయకులు సోమేలి లక్ష్మయ్య, వార్డు సభ్యులు కిరిసాని సుబ్బారావు, మత్సరాజు పాల్గొన్నారు

ముంచింగిపుట్టు: ప్రభుత్వం 90 శాతం సబ్సిడీతో రాజ్మా విత్తనాలను అందజేస్తుందని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస బాబు గురువారం పత్రికలో పేర్కొన్నారు. మండలంలో ఈ ఏడాది 296 క్వింటాళ్ల రాజ్మా విత్తనాలు 90శాతం రాయితీ పై పంపిణీ చేస్తామన్నారు. రైతులు రైతు సేవా కేంద్రం లోని వ్యవసాయ, ఉద్యాన సహాయకులను సంప్రదించి విత్తనాలను పొందవచ్చునని తెలిపారు.

డుంబ్రిగుడ : గిరి రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ విత్తనాలను ఖంద్రుము పంచాయతీ సర్పంచ్ కె.హరి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రాయితీ విత్తనాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగ పర్చుకోవాలన్నారు. మండల ఉపాధ్యక్షులు ఎస్ ఆనంద్, వార్డు సభ్యులు పి శోభన్ బాబు, ఏఈఓ పురుషోత్తంనాయుడు, మహిళా పోలీస్ సునీత, డిజిటల్ అసిస్టెంట్ విజయ్, నాయకులు రాజు, డోంబు, గోపి, దాసు బాబు, బుద్దు పాల్గొన్నారు.

రాజ్‌మా విత్తనాలను పంపిణీ చేస్తున్న సర్పంచ్ హరి

గాలికుంటు వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దండి

1 నుంచి పశు గణన చేపట్టండి : కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి -పాడేరు : 2030 నాటికి జిల్లాలో పశువులకు సంక్రమించే గాలికుంటు వ్యాధి పూర్తిగా నిర్మూలించి ఈ వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో గాలికుంటు వ్యాధి టీకాల వినియోగంపై పశు సంవర్ధక శాఖ రూపొందించిన గోడ పత్రికలను ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 5,95,500 ఆవులు, గేదెలు ఉన్నాయని, వాటిని గాలికుంటూ వ్యాధి సోకకుండా రెండవ దశ టీకాలు వేయాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఏడాది జన్మిస్తున్న 13,500 ఆడ పెయ్యలకు బ్రుసెల్లా వ్యాధి సోకకుండా బ్రుసెల్లా టీకాలు వేయాలని ఆదేశించారు. మొదటి విడతలో 4,500 పెయ్యలకు, మిగిలిన రెండు విడతలలో 4,500 చొప్పున పెయ్యలకు బ్రుసెల్లా టీకాలు వేయాలన్నారు. ఈ వ్యాధి పశువుల నుండి మానవులకు సంక్రమించే అవకాసం ఉన్నందున మనుష్యులకు సంక్రమించకుండా నాలుగు నుండి ఎనిమిది మాసాల వయసుగల ఆడ పెయ్యలకు టీకాలు వేయాలన్నారు. పాడి రైతులకు అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేసారు. వచ్చే నెల ఒకటవ తేదీ నుండి పశు గణన చేపట్టాలని పశుసంవర్ధక శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక శాఖ జిల్లా అధికారి . సిహెచ్. నరసింహులు, పశు వైద్యులు రాజీవ్ కిరణ్, డా. సుజన తదితరులు పాల్గొన్నారు.

ఆగని ఇసుక అక్రమ రవాణా

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: ఖాకీలు, రెవెన్యూ అధికారుల పని తీరు మండలంలో అక్రమార్కులకు అండగా నిలుస్తుంది. గబ్బాడ, బలిఘట్టం ఇసుక ర్యాంపులో మాయమైన ఇసుక గురించి పలుసార్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు హెచ్చరించినప్పటికీ అటు ఖాకీలకు గాని రెవెన్యూ అధికారులు గానీ కనీసం పట్టించుకోలేదు. ఇసుక అక్రమార్కులను గుర్తించాలని అయ్యన్నపాత్రుడు చెప్పినప్పటికీ అధికారులలో మాత్రం కనీస స్పందన లేదు. ఇసుక అక్రమ దందాపై రెవెన్యూ అధికారులు పోలీసు అధికారులు స్పందించకపోవడం పట్ల స్థానిక ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. బలిఘట్టం వరాహ నది సమీపంలో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతుండటంతో విషయం తెలిసిన వెంటనే ఆర్డీవో హెచ్‌వి జయరాం స్పందిస్తూ పోలీస్ రెవెన్యూ మైనింగ్ అధికారులకు హెచ్చరికలు జారీ చేశారు. అయినా ఇసుక దందా అక్రమాలన్నీ అధికారుల కనుసన్నల్లోనే జరుగుతున్నాయని స్థానిక ప్రజలు విమర్శించారు.పోలీసు, రెవెన్యూ, మైనింగ్ అధికారులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గత నెలలో ఎంక్వైరీ వేయాలని తెలియజేసినప్పటికీ అధికారులు మీనమేషాలు లెక్కిస్తూ కాలం వెళ్ళదీస్తున్నారు. ఇదే అదునుగా అక్రమార్కులు ఇసుక దోపిడీకి తెగబడుతున్నారు. ఇది ఇలానే జరిగితే రానున్న రోజుల్లో సామాన్యులకు ఇసుక దొరికే పరిస్థితి లేదని మండలంలో ప్రజలు అంటున్నారు. పరిస్థితులు ఇలాగే ఉంటే చెరువులు, సెలయేర్లు, గెడ్డలు, వాగులులలో ఇసుక మిగలకుండా కబ్జాలు చేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుక అని చెప్పినప్పటికీ సామాన్యులకు ఇసుక దొరకడం కష్టం గా మారి పోయింది. త్వరితగతిన విచారణ పూర్తి చేసి గబాడ ఇసుక ర్యాంపు వద్ద ఇసుక అమ్మకాలు కొనసాగించాలని భవన నిర్మాణ కార్మికులు కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డుపై పడి ఉన్న మృతదేహాలు

ద్విచక్ర వాహనాలు ఢీ

ఇద్దరు మృతి- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి -అరకులోయ రూరల్: మండలంలోని చినలబుడు పంచాయితీ తురాయిగూడ నాంది ఫౌండేషన్ మలుపు వద్ద గురువారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరో ఇద్దరుకి తీవ్ర గాయాలయ్యాయి. పెదలబుడు గ్రామానికి చెందిన జన్ని మనోజ్ (17), చొంపి గ్రామానికి చెందిన పద్మనాయక్ సురేంద్ర నాయుడు (22) మృతి చెందారు. మరో ఇద్దరు సిద్దు, సంతోష్‌ల పరిస్థితి విషమంగా ఉండడంతో క్షతగాత్రులను అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా విషాద సంఘటన విషయం తెలుసుకున్న సిపిఎం మండల కార్యదర్శి కిండంగి రామారావు అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. వారికి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

గెడ్డలో వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ పోలీస్టేషన్ పరిధి పెదగదలి గెడ్డవద్ద గురువారం ఒక వ్యక్తి మృతదేహన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులకు సమాచారమందించారు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. మృతుడు ఆరిలోవ తోటగరువు ప్రాంతానికి చెందిన ముచ్చుకర్ల సోంబాబు (50)గా పోలీసులు గుర్తించారు. సోంబాబు గత కొంతకాలంగా పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నాడు. మంగళవారం రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బుధవారం సాయంత్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం తెల్లవారు జామున పెదగదిలి గెడ్డ పక్కన మృతదేహం ఉండడంతో స్థానికులు పోలీసులకు సమాచారమందించారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సోంబాబు మంగళవారం రాత్రి బహిర్భూమికి వెళ్లి అక్కడే పడిపోయి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతదేహన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. మృతుడు సోంబాబుకు భార్య లక్ష్మి, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

సాగరతీరంలో గుర్తు తెలియని మృతదేహం

ప్రజాశక్తి - ఆరిలోవ : సాగరతీరం జోడుగుళ్లపాలెం వద్ద గుర్తు తెలియని మృతదేహన్ని గురువారం తెల్లవారు జామున స్థానికులు గుర్తించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు ఆరిలోవ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహన్ని కెజిహెచ్‌కు తరలించారు. సుమారు 50 ఏళ్ల వయసుగల వ్యక్తి మృతదేహం జోడుగుళ్లపాలెం బీచ్ ఒడ్డుకు కొట్టుకొచ్చింది. గురువారం ఉదయం సుమారు 10 గంటలకు మృతదేహన్ని స్థానికులు గుర్తించి ఆరిలోవ పోలీసులకు సమాచారం అందించారు. మృతుని చేతికి కట్టు ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. మృతదేహనికి సంబంధించిన వివరాలు లేకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. మృతదేహన్ని కెజిహెచ్, మార్చురీలో భద్రపరిచినట్టు పోలీసులు తెలిపారు.

అభివృద్ధి దిశగా గ్రామసభల నిర్వహణ

- ఐటిడిఎ పిఒ కట్టా సింహాచలం

ప్రజాశక్తి-రంపచోడవరం : ఉపాధి హామీ పథకం ద్వారా ఏజెన్సీలోని గ్రామాలను అభివృద్ధి చేసుకునే విధంగా ఈనెల 23న శుక్రవారం గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. గురువారం ఆయన తన ఛాంబర్‌లో మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో ప్రభుత్వం గ్రామసభలు ఏర్పాటు చేస్తుందని, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై తీర్మానాలు చేయాలని కోరారు.

విఆర్.పురం : శుక్రవారం ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న గ్రామసభలకు అన్ని సిద్ధం చేసినట్లు ఎంపిడిఒ ఆర్.ఫణింద్రరెడ్డి తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గ్రామంలోని అన్ని విషయాలను సామాజిక వనరుల చిత్రపటం ద్వారా పనులను గుర్తించాలని సూచించారు.

మారేడుమిల్లి : మండలంలో శుక్రవారం నిర్వహించనున్న గ్రామ సభలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో ఎ.వీర కిషోర్, ఏపీవో రెడ్డి బాబు గురువారం ప్రకటనలో కోరారు. మండలంలోని స్పెషల్ ఆఫీసర్లను ఒక్కక్క గ్రామ పంచాయతీకి ఒకరిని నియమించడం జరిగిందని తెలిపారు.

రాజవొమ్మంగి : మండలంలోని శుక్రవారం నిర్వహించే ఉపాధి హామీ గ్రామ సభలను ప్రజలు విజయవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో లోకుల యాదగిరిశ్వరరావు గురువారం తెలిపారు. గ్రామసభల్లో వీధిరోడ్లు, డ్రైన్లు, విద్యుత్ స్తంభాలు, వీధిలైట్లు, శ్మశాన వాటిక, వ్యవసాయ అనుబంధ పనులు వంటి జాబితాను గుర్తించి గ్రామసభల్లో తీర్మానం చేయడం జరుగుతుందని చెప్పారు.

సీలేరు : జీకే వీధి మండలం సీలేరులో శుక్రవారం నిర్వహించనున్న గ్రామ సభను ప్రజలు విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి వాసం శ్రీనివాస్, సర్పంచ్ దుర్జో విజ్ఞప్తి చేశారు. ఉదయం 11 గంటలకు సర్పంచ్ దుర్జో అధ్యక్షతన స్థానిక సచివాలయంలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

రెండో విడత దోమల నివారణ మందు పిచికారీ

ప్రజాశక్తి-సీలేరు : జీకే వీధి మండలం రింతాడ సచివాలయం పరిధి ఒన్ ఆసరాడ గ్రామంలో రెండో విడత దోమల నివారణ మందు పిచికారీ పనులు గురువారం చేపట్టారు. ఎసిఎం మందు పిచికారీ చేశారు. ఈ పనులను అసిస్టెంట్ మలేరియా అధికారి సత్యనారాయణ పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోమల మందు కొట్టిన గోడలను మట్టితో గాని పేడతో గాని అలకరాదని ప్రజలకు సూచించారు. పిచికారీ ప్రభావం 45 రోజులు ఉంటుందన్నారు. దోమల నివారణకు ఎసిఎం మందును ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో స్ప్రేయింగ్ చేయించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు దోమతెరలు వినియోగించాలన్నారు. కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి కానబాబు, మలేరియా సూపర్వైజర్ శ్రావణి సంధ్య, హెల్త్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశా వర్కర్లు రాజేశ్వరి, దినకుమారి, వెలుగు వివోఎ పుష్ప పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణ

ప్రజాశక్తి-మారేడుమిల్లి : మారేడుమిల్లి నుండి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలో గాలిగోపురం సమీపంలో సబ్ స్టేషన్‌కు వచ్చే కరెంట్ తీగలపై ఎండిన చెట్టు విరిగి పడడంతో కరెంటు తీగలు తెగి రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. సిబ్బంది ప్రసన్నకుమార్, నీలన్న దొర, లక్ష్మణ్, శ్రీను, బాపన్న దొర, సంఘటనా స్థలాన్ని చేరుకుని విరిగిన చెట్టు కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.

ఐపిఎస్ఒఎస్ అసెస్మెంట్ సర్వే

ప్రజాశక్తి-కొయ్యూరు : మండలంలోని బట్టపనుకుల గ్రామంలో ఐపిఎస్ఓఎస్ అసెస్మెంట్ సర్వే చేపట్టినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ విశ్వతేజ తెలిపారు. ఫీల్డ్ అసెట్స్, సోర్స్ పాయింట్లు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను 12 నివాస గృహాలు, అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ సంస్థలు, పాఠశాల, ఎఫ్‌టికె ఐదుగురు మహిళా సభ్యుల కార్యక్రమాలను గ్రామ నీరు పారిశుధ్య కమిటీ ఏర్పాటు, సభ్యుల వివరాలు తనిఖీ చేశారని తెలిపారు. జెజెఎం డిపిఎంయు జిల్లా కోఆర్డినేటర్ పి.పుల్లయ్య, కో-ఫెసిలిటేషన్ చేసారు. ఈ కార్యక్రమంలో డీపీఎం రాజేష్, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆనంద్, ఐపిఎస్ఓఎస్ సర్వే బృందం సభ్యులు రహంతుల్లా, గ్రామసర్పంచ్ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి ప్రసన్న, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, అంగన్వాడీ వర్కర్స్, పంపు ఆపరేటర్స్ పాల్గొన్నారు.

అధైర్యపడకండి.. అండగా ఉంటాం

- మృతుల కుటుంబాలకు రూ.కోటి, తీవ్ర గాయాలైన వారికి రూ.50 లక్షలు చొప్పున పరిహారం
- ఫార్మా ప్రమాద ఘటన ఎంతగానో కలిచివేసింది
- ఎసెన్షియా యాజమాన్య నిర్లక్ష్యంతోనే ప్రమాదం
- విశాఖ, అనకాపల్లి పర్యటనల్లో సిఎం చంద్రబాబు ఫార్మా ప్రమాద బాధితులకు పరామర్శ

కెజిహెచ్‌లో మృతుల కుటుంబీకులను పరామర్శిస్తున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, అనకాపల్లి ప్రతినిధి, ఎంవిపి.కాలనీ విలేకరి

'ఫార్మా సిటీలో జరిగిన ప్రమాదం నన్ను ఎంతగానో కలిచివేసింది. 17 మంది మృతి చెందం, 36 మంది గాయపడటం అత్యంత దురదృష్టకరం. ఘటనను తలచుకుంటే ఎంతో బాధేస్తోంది. గత వైసిపి ప్రభుత్వం వ్యవస్థలను సర్వనాశనం చేసింది. అటువంటి సమయంలో మా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుంటోంది. ఇంతలోనే ఈ ఘటన జరిగిపోయింది. ఎవరూ అధైర్య పడకండి. అందరికీ అండగా ఉంటాం' అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబునాయుడు అన్నారు. విశాఖ నగరంలోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫార్మా సిటీ ప్రమాద క్షతగాత్రులను, కెజిహెచ్ మార్చురీ వద్ద ఉన్న మృతుల కుటుంబీకులను ఆయన గురువారం పరామర్శించారు. వారి గోడును విన్నారు. అనంతరం మాట్లాడుతూ ఎంత ఖర్చయినా భరించి ప్రభుత్వం అందరికీ సూపర్ స్పెషాలిటీ వైద్యం అందిస్తుందన్నారు. శరీరం 57 శాతం కాలిన దేవుడుకు ప్లాస్టిక్ సర్జరీ చేసి మునుపు ఎలా ఉన్నాడో అలా తయారు చేసేలా వైద్యం అందివ్వాలని వైద్యులను ఆదేశించారు. 17 మంది మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారికి రూ.50 లక్షలు, స్వల్ప గాయాలైన వారికి రూ.25 లక్షలు చొప్పున పరిహారాన్ని కంపెనీ అందిస్తుందన్నారు. ఈ సంఘటన ఎలా జరిగింది ? ఎందుకు జరిగింది ? బాధ్యులెవరు ? అన్న అంశాలను, ఇంకా ఏమైనా లోపాలుంటే వాటన్నింటినీ ప్రభుత్వం అధ్యయనం చేస్తుందని తెలిపారు. భద్రతా చర్యల ప్రక్షాళనకు ఆదేశాలు జారీ చేశామన్నారు. సేఫ్టీ ఆడిట్ జరగకపోవడమే ఈ ఘటనకు ప్రధాన కారణమని, అన్నింటినీ స్ట్రీమ్‌లైన్ చేస్తామని అన్నారు. ఇప్పుడు బాధితులకు ఇచ్చిన ఆర్థిక సాయం, పరిహారం తాత్కాలికమైనదేనని, శాశ్వతంగా ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ఏం చేయాలో ప్రభుత్వం ఆలోచిస్తుందని అన్నారు. ఎసెన్షియా ఫార్మా కంపెనీ యాజమాన్య నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందన్నారు. చంద్రబాబు వెంట రాష్ట్ర మంత్రి గుమ్మడి సంధ్యారాణి, విశాఖ ఎంపీ శ్రీభరత్, భీమిలి ఎంఎల్ఎ గంటా శ్రీనివాసరావు తదితరులున్నారు.

కెజిహెచ్‌లో ఆందోళన చేపట్టిన సిఐటియు, సిపిఎం నాయకులు

అస్వస్థతకు గురైన చిన్నారులను పలకరించిన సిఎం

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నం అనాథాశ్రమంలో కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురై కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్న చిన్నారులను చంద్రబాబునాయుడు పరామర్శించారు. చిన్న పిల్లల వార్డులోని ఒక్కో బెడ్ వద్దకూ వెళ్లి ప్రతి చిన్నారితో ఆప్యాయంగా మాట్లాడారు. మరేం భయం లేదని.. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. చిన్నారులకు అందుతున్న వైద్య సేవలపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

నిలకడగా క్షతగాత్రుల ఆరోగ్యం

ఎసెన్షియా ఫార్మాలో బుధవారం మధ్యాహ్నం జరిగిన ప్రమాదంలో గాయాలపాలై విశాఖపట్నంలోని పలు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న 14 మంది ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని అధికారులు తెలిపారు. తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్న వారిలో ముగ్గురు షీలానగర్‌లోని కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌లో ఉండగా, ఏడుగురు వెంకోజీపాలెం వద్ద ఉన్న మెడికవర్ హాస్పిటల్‌లో వైద్యం పొందుతున్నారని తెలిపారు. అదేవిధంగా కూర్మన్నపాలెంలోని పవన్ సాయి హాస్పిటల్‌లో ముగ్గురు, గాజువాకలోని ఆర్కె హాస్పిటల్‌లో ఒకరు చికిత్స పొందుతున్నారని వెల్లడించారు.

బాధితులకు అండగా సిఐటియు, సిపిఎం

ఎసెన్షియా యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగానే రియాక్టర్ పేలి పెద్ద ప్రమాదం సంభవించి కార్మికులు మృత్యువాత పడ్డారని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు అన్నారు. చనిపోయిన ఒక్కో కుటుంబానికి తక్షణం రూ.కోటి చొప్పున నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కంపెనీ యాజమాన్యాన్ని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. గురువారం కెజిహెచ్ మార్చురీ వద్ద బాధిత కుటుంబాలను సిఐటియు విశాఖ, అనకాపల్లి జిల్లాల ప్రధాన కార్యదర్శులు ఆర్‌కెఎస్‌వి.కుమార్, జి.కోటేశ్వరరావు, సిపిఎం విశాఖ, అనకాపల్లి జిల్లాల కార్యదర్శులు ఎం.జగ్గునాయుడు, కె.లోకనాథంలతో కలసి ఆయన పరామర్శించారు. ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో రాష్ట్రంలో పరిశ్రమల్లో ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో సిహెచ్.నర్సింగరావు మాట్లాడారు. ఇంతమంది చావుకు కారణమైన యాజమాన్యాన్ని అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ స్పందిస్తూ అందరి నుంచీ ఆ డిమాండ్ ఉందని, ప్రమాద కారకులు ఎక్కడా వున్నా పట్టుకొచ్చి వారు చేసిన తప్పుకు శిక్ష పడేలా చేస్తామని తెలిపారు. అనకాపల్లి కలెక్టర్, ఎస్‌పి ఘటనపై పర్యవేక్షణ చేస్తున్నారని వెల్లడించారు.

సిపిఐ వినతి

ఫార్మా ప్రమాదంలో మృతిచెందిన వారికి నష్టపరిహారం చెల్లించడంతో పాటు వారి కుటుంబంలో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని కోరుతూ సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం పైడిరాజు సిఎం చంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు.

తహశీల్దార్లు బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-మారేడుమిల్లి

మారేడుమిల్లి మండల తహశీల్దార్‌గా కారం సుబ్బారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. కృష్ణ జిల్లా నాగలంక నుండి మారేడుమిల్లి తహసీల్దార్‌గా బదిలీపై సుబ్బారావు వచ్చారు. గతంలో ఎటపాక తహసీల్దార్‌గా ఆయన పని చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఎటువంటి రెవెన్యూ సంబంధించిన సమస్యలున్నా నేరుగా సంప్రదించాలని కోరారు. తహశీల్దారు సుబ్బారావుకు డిప్యూటీ తహశీల్దారు బాలాజీ, ఆర్ఐ ఏసుబాబు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అడ్డతీగల : అడ్డతీగల మండల తహశీల్దారుగా వైవి.సుబ్రహ్మణ్యాచారి బాధ్యత స్వీకరించారు. ఆయన గతంలో పశ్చిమగోదావరి జిల్లా దేవరపల్లి తహశీల్దారుగా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చారు. మండల ప్రజల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని చెప్పారు.

రాజవొమ్మంగి : రాజవొమ్మంగి మండల తహశీల్దారుగా కరక సత్యనారాయణ గురువారం బాధ్యతలు స్వీకరించారు. సత్యనారాయణ గతంలో దేవిపట్నం మండల తహశీల్దారుగా పనిచేసి, ఎన్నికల నేపథ్యంలో కృష్ణా జిల్లాకు బదిలీ అయ్యారు. ఇప్పటివరకు ఇక్కడ పని చేసిన డివి సత్యనారాయణ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్‌ను డిప్యూటీ తహశీల్దార్ అల్లు సత్యనారాయణ, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.

రేఖపల్లి పంచాయతీలో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని రేఖపల్లి పంచాయతీ పరిధిలోని అన్ని గ్రామాల్లో సర్పంచ్ పూనెం సరోజిని, పంచాయతీ కార్యదర్శి శివప్రసాద్ ఆధ్వర్యాన పారిశుధ్య పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో మురికి కాలువలు, నీటి గుంటల్లో నీరు నిల్వ ఉండటం వల్ల గ్రామాల్లో దోమల వృద్ధి ఎక్కువగా ఉందని, దీంతో ప్రజలు జ్వరాలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వ్యాధులు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యగా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న ఎంపిపి లక్ష్మి, సర్పంచి సరోజిని

ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-విఆర్.పురం : మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటాలని ఎంపిపి కారం లక్ష్మి, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజినీ అన్నారు. 'అమ్మ పేరుతో మొక్క' కార్యక్రమంలో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం ఎంపీపీ లక్ష్మి, సర్పంచ్ సరోజినీ చేతులు మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఇంటి ముందు మొక్కలు నాటడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని చెప్పారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారాయణ, మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, నాయకులు జి.లక్ష్మణరావు, కె.సత్యనారాయణ, తాతబాబురెడ్డి, ఎంపిడిఒ కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

24న జెడ్‌పి స్థాయీ సంఘ సమావేశాలు

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నం జిల్లా పరిషత్ స్థాయీ సంఘం సమావేశాలు శనివారం జరుగుతాయని జిల్లా పరిషత్ కార్యనిర్వహణ అధికారి డి.సత్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు 2, 5 స్థాయీ సంఘాల సమావేశాలు, 11 గంటలకు 4, 3 స్థాయీ సంఘాల సమావేశాలు, మధ్యాహ్నం 12 గంటలకు 6, 7, 1 స్థాయీ సంఘాల సమావేశాలు జరుగనున్న నేపథ్యంలో అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.